పత్రికాప్రకటన                                                                 కాకినాడ, మార్చి 6, 2018.

## జిల్లాలో ఎవిన్యూ ప్లాంటేషన్ పరిరక్షించాలి.

– జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా.

జిల్లాలో ఎవిన్యూ ప్లాంటేషన్ పథకం ద్వారా నాటిన మొక్కలు సంరక్షణ శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారంనాడు కలెక్టరేట్‌లో డిఆర్‌డిఏ, వెలుగు పథకాల అమలు ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 578 గ్రామ పంచాయతీలలో 653 కిలోమీటర్ల మేర ఎవిన్యూ ప్లాంటేషన్ చేపట్టడం జరిగిందని, వీటి సంరక్షణ శాతం 88.46 ఉందని, ఈ శాతాన్ని 90 శాతానికి పైగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు క్లస్టర్ ఇన్‌చార్జీలు నాటిన మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోయించడంతోపాటు రానున్న వేసవి దృష్ట్యా మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లాలోని 217 గ్రామ పంచాయతీలలోచేపట్టిన పండ్ల తోటల పెంపకం ,సంరక్షణ 5070 ఎకరాలలో 96.60 శాతం ఉందని, వీటిని నూరు శాతం సంరక్షించాలన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 52920 స్వయం సహాయక సంఘాలకు 1223 కోట్లు బ్యాంకు లింకేజీ ఇప్పించాలని లక్ష్యంకాగా, 33946 స్వయం సహాయక సంఘాలకు 1270 కోట్లు రుణంగా ఇప్పించడం జరిగిందన్నారు. మిగిలిన ఎస్‌హెచ్‌జీలకు రుణాలు ఇప్పించడం కోసం స్వయం శక్తి సంఘాలను చైతన్యపరచి, బ్యాంకు రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాపిటల్ ఇన్ఫ్యూజన్ (పసుపు ,కుంకుమ) పథకం క్రింద మూడవ విడతలో 89,317 స్వయం సహాయక సంఘ సభ్యులకు 2000 రూపాయలు చొప్పున 165 కోట్లు ఈ నెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందచేయనున్నట్లు తెలిపారు. స్త్రీ నిధి పథకం క్రింద 10 ,500 సభ్యులకు 41 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని లక్ష్యంకాగా 3865 మంది సభ్యులకు 18.62 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ఈ పథకం క్రింద లక్ష్యాలను సాధించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 'ఉన్నతి' పథకం క్రింద ఎస్‌సి/ఎస్‌టి సబ్ ప్లాన్ పనులు వేగవంతం చేయాలని కలెక్టరు సూచించారు. స్వయం సహాయక సంఘాల మొబైల్ బుక్ కీపింగ్‌లో జిల్లాలో ఉన్న 84,958స్వయం శక్తి సంఘాలకు గాను 21,511 స్వయం సహాయ సంఘాల డేటా అప్‌లోడ్ చేసి రాష్ట్రంలో ఈ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో చంద్రన్న బీమా పథకం క్రింద ఈ సంవత్సరం ఇప్పటి వరకు 5513 క్లెయిమ్‌లు రాగా వీటిలో 5410 అర్హత కలిగిన క్లెయిమ్‌లను ఇన్స్యూరెన్స్ కంపెనీకి పంపడం జరిగిందన్నారు. వీటిలో 4660 క్లెయిమ్‌లు పరిష్కరించడం జరిగిందన్నారు. చంద్రన్న బీమా క్లెయిమ్‌లు పరిష్కారానికి వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించారు. ఈ పథకం క్రింద చెల్లించవలసిన ఉపకార వేతనాల డేటా కూడా అప్‌డేషన్ చేయాలన్నారు . చంద్రన్న బీమా ఇన్స్యూరెన్స్ బాండ్‌లను ఆయా లబ్దిదారులకు అందచేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఏ ప్రోజెక్ట్ డైరెక్టర్ ఎస్.మల్లిబాబు, అదనపు పిడీలు రత్నాకర్, సత్యం నాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )